రంఛన్‌గా పింఛన్లు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: ప్రతి నెలా అవ్వాతాతలకు ఠంఛన్‌గా ఇంటి వద్దే సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ మూడువేలకు పెంచారన్నారు. ఎన్నికల వాగ్దానాలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మండలంలో కొత్తగా మంజూరైన 115 పెన్షన్లతో కలిపి 8,906 మందికి పెన్షన్లకు రూ.2.58 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ హయాం కంటే ఎక్కువగానే రోడ్లు వేశామని, అభివృద్ధి లేదని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం కపిలేశ్వరపురానికి చెందిన లబ్ధిదారునికి ఇంటిపట్టా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఎంపీడీఓ కొండేటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

గుడివాడరూరల్: నందివాడ మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) గురువారం ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15ఏళ్లుగా తనను ఎంతో ఆదరిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనన్నారు. నూతన సంవత్సరంలో నందివాడ మండలంలో పాటు గుడివాడ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎప్పటి నుంచో నందివాడ మండలంలో ఉన్న తాగునీటి సమస్యలకు నూతన సంవత్సరంలో శాశ్వత పరిష్కారం చేపట్టామని, ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరును అందజేస్తామన్నారు. నిత్యం తన వెంట నిలుస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న నందివాడ మండల వైఎస్సార్‌సీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల కాలంలో నందివాడ మండలంలో ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రపూరిత రాజకీయాలను ప్రజల మద్దతుతో తిప్పికొట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మండలి హనుమంతరావు, నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గుడివాడ మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోట నాగరాజు, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చింతాడ నాగూర్, వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల నాగరాజు, గుల్లపూడి చంద్రశేఖర్, గుడివాడ పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, గుడివాడ మండల పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని, పార్టీ నాయకులు

ఫుల్‌జోష్‌తో ఆడుదాం ఆంధ్రా పోటీలు

- విద్యార్థులు, యువత నుంచి విశేష స్పందన
- పండుగ వాతావరణంలో క్రీడా పోటీలు

గుడివాడరూరల్: మండలంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మోటూరు, చౌటపల్లి, మల్లాయపాలెం సచివాలయాల పరిధిల్లోని జెడ్పీ పాఠశాలల క్రీడా ప్రాంగణాల్లో జరుగుతున్న క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గొల్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ అధికారులతో కలసి క్రీడా పోటీలను గురువారం సందర్శించి వీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనగాని వెంకటరమణ, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, సచివాలయ ఉద్యోగులు, క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు

ఏపీలో పింఛన్ల పెంపు చరిత్రాత్మకం

ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లను రూ.3 వేలకు పెంచి చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అడవి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలో 154 మందికి నూతన వైఎస్సార్ పింఛన్ల కానుకను గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ 2018–2019 ఏడాదిలో టీడీపీ ప్రభుత్వం కైకలూరు మండలంలో 5643 మందికి పింఛన్లు అందిస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 9,795 మందికి పింఛన్ అందిస్తున్నారన్నారు. ఏడాదికి ఒక్క కైకలూరు మండలంలోనే రూ.35 కోట్ల 26 లక్షల 20 వేలను పింఛన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 12 వేలు ఇంటి స్థలాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. వాటిలో కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్‌లో ఒకే ప్రాంతంలో 3 వేల గృహాలను నిర్మిస్తున్నామని వివరించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ హమీద్, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ కమిటీ అధ్యక్షుడు బలే నాగరాజు, జిల్లా పార్టీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ జహీర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, జిల్లా మహిళా విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉలిసి వసంతకుమారి, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ సెక్రటరీ ఎస్.శ్యామ్‌సుందర్, జిల్లా ముస్లిం మైనార్టీ విభాగ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రాంబాబు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, వేదికపై ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తదితరులు

క్లుప్తంగా

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



కాజ(మొవ్వ): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం కాజ గ్రామంలో గురువారం వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా 115 మందికి నూతన పెన్షన్‌ల పంపిణీ, 41 మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేదవారికి అందాలన్నా, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, గ్రామ ఎంపీటీసీలు పేకేటి వెంకట లక్ష్మి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, నాయకులు గోగినేని పెరుమాళ్లు, మత్రివాడ బాబ్జిరెడ్డి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతకు అభా కార్డులు



కనుమూరు(పామర్రు): రోగికి దేశంలో ఎక్కడైనా సత్వర నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్(అభా)కార్డులను మంజూరు చేస్తున్నట్టు వికసిత్ భారత్ జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకరరావు తెలిపారు. మండలంలోని కనుమూరు గ్రామంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం లబ్ధిదారులకు అభా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగికి దేశంలో ఎక్కడైనా సత్వర నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు అభా కార్డు ద్వారా దేశంలో ఎక్కడి నుంచైనా సత్వర వైద్య సేవలు పొందేందుకు అవకాశం ఉంటుదని అన్నారు. దీర్ఘ కాలిక వ్యాధి గ్రస్తులు, ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఆరోగ్య పరంగా ఇబ్బందులకు గురయ్యే వారికి వెంటనే వైద్యం అందించేందుకు ఈ కార్డు ఎంతగానో దోహద పడుతుందన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులకు ఈ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎంపీటీసీ యార్లగడ్డ పావని తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



గుడివాడరూరల్: పేద వర్గాల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. పట్టణంలోని 31వ వార్డు నెహ్రూచౌక్ సెంటర్‌లోని సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మండలి హనుమంతరావు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

నేడు కైకలూరుకు మంత్రుల రాక



ఏఎంసీ నూతన చైర్మన్ వీర్రాజు

కైకలూరు: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి శుక్రవారం శాసనమండలి చైర్మన్, పలువురు మంత్రులు కైకలూరుకు రానున్నారు. మండవల్లికి చెందిన చేబోయిన వీర్రాజు చైర్మన్‌గా, కైకలూరు మండలం భుజబలపట్నంకు చెందిన ఉచ్చుల చినరాజు వైస్ చైర్మన్‌గా, ఇతర కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారానికి భారీ ఏర్పాట్లు చేశారు. ట్రావెలర్స్ బంగ్లా నుంచి ఏఎంసీ కార్యాలయం వరకు భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రులు పినిపే విశ్వరూప్, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని, పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కొడాలి నాని



పెలికాన్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ వైద్య సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: పేద వర్గాల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. పట్టణంలోని నాగవరప్పాడులోని పెలికాన్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్ వైద్య సేవలను గురువారం ఎమ్మెల్యే కొడాలి నాని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అధునాతన వైద్య విభాగాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కొడాలి నానిని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ యలమంచిలి రోజా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నందివాడ మండల ఎంపీపీ పెయ్యల ఆదాం, గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్, పట్టణ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పాలడుగు వెంకట్రావ్, పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మట్టా జాన్‌విక్టర్, పార్టీ సీనియర్ నాయకుడు మండలి హనుమంతరావు, ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, గుడివాడ జెడ్పీటీసీ గొల్ల రామకృష్ణ, బీసీ నాయకుడు కేఎస్ రాజా, ప్రముఖ వైద్యుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ

పామర్రు: అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయి బ్రెయిలీ వారికి ప్రత్యక్ష దైవమని ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పామర్రు కళా పరిషత్ అధ్యక్షుడు ఎస్.త్రివిక్రమరావు అన్నారు. స్థానిక బాలికల పాఠశాలోని భవిత ప్రభుత్వ దివ్యాంగుల పాఠశాలలో కళా పరిషత్ ఆధ్వర్యంలో గురువారం బ్రెయిలీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. అనంతరం కళా పరిషత్ డైరెక్టర్ వెంకటనారాయణ వితరణతో విద్యార్థులకు భోజన వసతి కల్పించారు.

ప్రిన్సిపాల్‌పై చర్యకు అధ్యాపకుల వినతి

మొవ్వ: స్థానిక వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌పై తగు చర్యలు తీసుకోవాలని కళాశాల అధ్యాపకులు పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనారోగ్యంతో ఉన్న సిబ్బందికి సెలవులు ఇవ్వకపోవటం, జీతాలు నిలుపుదల చేయటం, సబార్డినేట్స్ అయిన తమను హీనంగా మాట్లాడుతున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రిన్స్‌పాల్ ఎస్.మాధవిని వివరణ కోరగా రెండు నెలల్లో న్యాక్ విజిట్ ఉన్న నేపథ్యంలో అధ్యాపకులు సహకరించకుండా తనపై అసత్య అభియోగాలు చేస్తున్నారని ఆరోపించారు.

ఏడు మద్యం సీసాలు స్వాధీనం

తోట్లవల్లూరు: అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన మండల కేంద్రమైన తోట్లవల్లూరులో జరిగింది. స్థానిక కృష్ణా కరకట్టపై బడ్డీ కొట్టు నిర్వహిస్తున్న జంపాన వెంకటేశ్వరమ్మ వద్ద గురువారం ఉదయం 7 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని, ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలియజేశారు.

వైభవంగా అనఘాష్టమి వ్రతం

మండవల్లి: మండలంలోని లోకుమూడి దత్తాశ్రమంలో గురువారం ప్రధాన అనఘాష్టమి వ్రతం ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వినియోగం పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతల శోభాయాత్ర

మండవల్లి: మండవల్లి, చావలిపాడు, కొవ్వాడలంక, ఇంగిలిపాకలంక గ్రామాల్లో ఇంటింటికీ అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ గుడివాడ చిట్టిబాబు, మండవల్లి ప్రముఖ్ యిన్నా వెంకటేశ్వరరావు, బండారు వెంకయ్య, బండి దివాకర్ పాల్గొన్నారు.

■ ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ వెళ్లి అందజేయాలి

పెదపారుపూడి: ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అందించాలని ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి అన్నారు. పెదపారుపూడి సచివాలయంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై గురువారం వలంటీర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. మండలానికి సుమారు 1200 కార్డులు వచ్చాయని, ఇప్పటివరకు 50 శాతం కార్డులు వలంటీర్ల ద్వారా అందించామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

■ విద్యార్థులకు 100 స్టీల్ ప్లేట్ల వితరణ

పమిడిముక్కల: పెనుమత్స ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం దాత మొవ్వ రామచంద్రరావు తన కుటుంబసభ్యులతో కలిసి మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. విద్యార్థులు భోజనాలు చేసేందుకు అవసరమైన 100 స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. పెన్నులు, పెన్సిళ్లు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దండమూడి అచ్చమాంబ, హెచ్‌ఎం శ్రీధర్, వైద్యులు సుజన, సుబ్బారావు, సునీల్, మధులిఖ పాల్గొన్నారు.

■ విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

కైకలూరు: కైకలూరులోని జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, హెచ్‌ఎం శ్రీకృష్ణ, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

■ గాలికుంటు నివారణకు టీకాలు

గుడ్లవల్లేరు: వడ్లమన్నాడులోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు లైవ్ స్టాక్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకరరావు గురువారం టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 2నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ రత్నవీణ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము,

ఉంగ్రపూడి, పోలవరం అడ్డ రోడ్, పామర్రు మండలం, కృష్ణాజిల్లా

టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, పామర్రు మండలం, ఉంగ్రపూడి పోలవరం క్రాస్ రోడ్ [illegible] శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము నకు చెందిన ఈ క్రింది [illegible] హక్కులు ది.20.01.2024 నుండి 19.01.2025 వరకు 1 సంవత్సరము [illegible] హక్కునకు టెండరు కం బహిరంగ వేలము పాట శ్రీ స్వామి వారి దేవస్థానం ఆవరణలో ది.10.01.2024న [illegible] 4.00 గంటలకు [illegible]

క్ర.సం.	హక్కు వివరము	ధరావత్తు సొమ్ము రూ.	కాలపరిమితి
1.	శ్రీ స్వామివారికి [illegible] హక్కు	50,000/	30.01.2024 ను 19.01.2025 1 సంవత్సరం
2.	శ్రీ స్వామి వారికి [illegible] హక్కు	5,000/	

ముఖ్య షరతులు : 1. [illegible] 02.01.2024 నుండి 09.01.2024 వరకు [illegible] 200/- [illegible] 10.01.2024 [illegible] 11.30 గంటల [illegible] 3. సీల్డు టెండర్లు 10.01.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు [illegible]

ఇట్లు : యల్. సత్యవతి, కార్యనిర్వాహణాధికారిణి